RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 61 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 8 డిసెంబర్ 2024

# పాఠశాలల నుంచే డ్రగ్స్ వ్యతిరేక పోరాటం

## - టీచర్-పేరెంట్స్ మీటింగ్‌లో చంద్రబాబు పిలుపు

**ఈగిల్ వ్యవస్థతో గంజాయి నిర్మూలన - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



బాపట్ల,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:
డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తామన్నారు. ఈగల్ వ్యవస్థపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈగల్ వ్యవస్థను తీసుకువచ్చి గంజాయి వినియోగాన్ని పూర్తిగా నివారిస్తామని తెలిపారు. బాపట్ల మున్సిపల్ పాఠశాలలో శనివారం పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరిగింది. బాపట్లలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో చంద్రబాబు, లోకేష్ మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో చంద్రబాబు, లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఎలక్ట్రానిక్ డివైసెస్‌తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చాలా మంది తయారయ్యారని వారి చర్యలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. మిగతాది 2లో...

# చిన్నారుల మిస్సింగ్ పై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్

## ఏపీలో 3 వేల మంది చిన్నారులు మిస్సింగ్ సీఎస్‌కు సమన్లు జారీచేసిన ఎన్‌హెచ్‌ఆర్సీ

అమరావతి,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:
ఆంధ్రప్రదేశ్‌లో చిన్నారుల మిస్సింగ్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. 3 వేల మంది బాలికలు తప్పిపోయిన ఇష్యూకు సంబంధించి నివేదిక ఇవ్వాలని గతంలో ప్రభుత్వానికి (సీఎస్, డీజీపీ)కి ఆదేశాలు ఇచ్చినట్టు స్పష్టం చేసింది. అయినా అందుకు సంబంధించి నివేదికను ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేసింది. అందుకే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరవ్వాలని.. ఎన్‌హెచ్‌ఆర్సీ సమన్లు జారీ చేసింది. 20.01.2025న కమిషన్ ముందు అవసరమైన సమాచారం, వివరాలతో వ్యక్తిగతంగా హాజరవ్వాలని స్పష్టం చేసింది. అయితే.. 14.01.2025 లోపు సమగ్ర నివేదిక అందజేస్తే.. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉంటుందని.. జాతీయ మానవ హక్కుల కమిషన్ వెల్లడించింది. న్యాయవాది, సామాజిక కార్యకర్త ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. ఓ పత్రికలో ప్రచురించిన వివరాలను ఫిర్యాదుకు జత చేశారు. ఫిర్యాదు ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లో 3 వేల మంది బాలికలు అదృశ్యమయ్యారని పేర్కొన్నారు. ప్రతిరోజూ 8 మంది కంటే ఎక్కువ మంది బాలికలు తప్పిపోయారని వివరించారు. 2022లో డేటా ప్రకారం.. వారిలో చాలామంది ఆచూకీ తెలియలేదన్నారు. దాదాపు 371 మంది తప్పిపోయిన బాలికల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదని.. ఫిర్యాదుదారు ఆరోపించారు. రాష్ట్రంలో మొత్తం 3,592 మంది బాలికలు అదృశ్యమయ్యారు. వారిలో 3,221 మంది బాలికల ఆచూకీ లభించింది. ఈ ఫిర్యాదుపై ఎన్‌హెచ్‌ఆర్సీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైన ప్రతిస్పందనను పన్నెండు వారాల్లోగా సమర్పించాలని సీఎస్, డీజీపీని ఆదేశించింది. 2022, 2023, 2024 సంవత్సరాల్లో తప్పిపోయిన పిల్లల సమగ్ర స్థితి నివేదికను 18-06-2024 తేదీన ఆంధ్రప్రదేశ్ అదనపు డీజీపీ వీడియో లెటర్ ద్వారా సమర్పించారు. కానీ.. సీఎస్ నుంచి ఎలాంటి నివేదిక రాలేదు. దీంతో సీఎస్ వ్యక్తిగతంగా హాజరవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సమన్లు జారీ చేసింది.

# రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ సంతోషకరం

**సోలార్ విద్యుత్ ఒప్పందాల ముడుపులపై విచారణ ఎక్కడ? : వైఎస్ షర్మిల**




2లో

# టీచర్లే నిజమైన హీరోలు...

## వారిని గౌరవించండి: కడపలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

**ఏపీలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్**

**కడప కార్పొరేషన్ హైస్కూల్లో సమావేశానికి హాజరైన పవన్**

**విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం**



కడప ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:
ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న రీతిలో తీసుకువచ్చిన కార్యక్రమం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్. రాష్ట్రంలో ఉన్న దాదాపు 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో నేడు ఈ పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో జరిగిన సమావేశానికి హాజరు కాగా... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కడపలోని కార్పొరేషన్ హైస్కూల్ లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు.
పవన్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఓ తరగతి గదిలో విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. వారు ఎలా చదువుతున్నారు, పాఠ్యాంశాలు ఎలా ఉన్నాయి? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేరెంట్-టీచర్ మీటింగ్ లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పేరెంట్-టీచర్ మీటింగ్ కోసం తాను కడపను ఎంచుకోవడానికి కారణం ఉందని, ఇది ఎక్కువ గ్రంథాలయాలు ఉన్న నేల అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కడప చదువుల గడ్డ అని అభివర్ణించారు. మిగతాది 2లో...

# రైతాంగం తరపున జగన్ కార్యాచరణ

## ఈనెల 13న అనంతపురంలో వైసీపీ ధర్నా

**వైఎస్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ : అనంత వెంకట్రామిరెడ్డి**



అమరావతిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:ఈనెల 13న అనంతపురం జిల్లాలో వైసీపీ ర్యాలీ నిర్వహించనుంది. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లాలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని... ఖరీఫ్ సీజన్ లో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు భారీగా నష్టపోయారని చెప్పారు. పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో... వ్యాపారులు, దళారులు కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. రైతాంగం తరపున తమ అధినేత జగన్ కార్యాచరణ ప్రకటించారని తెలిపారు. ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు... అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా బయల్దేరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తామని చెప్పారు. ఈ ధర్నా కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల వైసీపీ సమన్వయకర్తలు... పార్టీ కార్యకర్తలు, రైతులను భాగస్వామ్యం చేసుకుని తరలిరావాలని కోరారు.

# నాలుగు జాతీయ అవార్డులు దక్కించుకున్న ఏపీ

**వివిధ అంశాల్లో చూపిన పనితీరు ఆధారంగా అవార్డులు**

**నాలుగు కేటగిరీల్లో అవార్డులకు ఎంపికైన నాలుగు గ్రామాలు**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్న సర్పంచ్ లు**



అమరావతిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:
ఆంధ్రప్రదేశ్ లోని నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులను కైవసం చేసుకున్నాయి. వివిధ అంశాల్లో చూపిన అద్భుత పనితీరుకు సంబంధించి ఈ అవార్డులను ప్రకటించారు. 'సంతృప్తికర తాగునీరు' కేటగిరీలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామం, 'ఆరోగ్యకర' కేటగిరీలో చిత్తూరు జిల్లా ఐరాల మండలం బొమ్మసముద్రం గ్రామం, 'సామాజిక భద్రత' కేటగిరీలో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామం, 'పచ్చదనం పరిశుభ్రత' కేటగిరీల్లో అనకాపల్లి జిల్లా తగరం పూడి గ్రామం జాతీయ అవార్డులకు ఎంపికయ్యాయి.
2022-23లో చూపిన పనితీరు ఆధారంగా ఈ అవార్డులను ప్రకటించారు. అవార్డుల కార్యక్రమం ఈనెల 11న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరగనుంది. అవార్డులు గెలుచుకున్న ఆయా గ్రామాల సర్పంచ్ లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెమెంటోతో పాటు, రూ. కోటి చొప్పున నగదును బహుమతిగా అందుకోనున్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి.!

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల/నంద్యాల డిసెంబర్ 07: విజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి సమాజంలో మంచి గౌరవప్రదమైన స్థాయిలో ఉండేలా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కోరారు. అకడమిక్ విద్యతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికి తీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. వార్షిక పాఠ్యాంశాలలో ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధమయ్యే రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయాలన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారు, పాఠ్యాంశాలు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు విద్యార్థులు మరింత పరిణితి చెందేందుకు, ప్రోత్సహించేందుకు అవసరమైన అంశాలను విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అభ్యాసన సామర్థ్యాలు, క్రీడలు, విద్యార్థులకు ఆసక్తి వున్న అంశాలను గుర్తించి భవిష్యత్తులో ఏ విధంగా మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తమవుతోనే పిల్లల భవిష్యత్తు చక్కగా దిద్దబడుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు, విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఏ విధంగా ఉన్నారనే అంశాలపై ప్రభుత్వం ర్యాంకింగ్ ఇవ్వనుందని కలెక్టర్ తెలిపారు. 20 మంది క్వాలిఫై టీచర్లు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 398 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని... ఈ పాఠశాలలో చదివే పిల్లలకి మంచి ఫౌండేషన్ ఉంటుందని తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీల వ్యసనానికి గురవుతున్నారని తల్లిదండ్రులు బాధపడుతున్న తరుణంలో పిల్లల భవిష్యత్తు గుర్తించి పిల్లల్లో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయులపై వుందన్నారు. సమాజంలో గౌరవింపబడాలంటే 5 వ కారాలతో కూడిన ప్రవర్తన ఉండాలని సూచించారు. వస్త్రేనా వపుషా వాచా విద్య యా వినయైన చ వ కారైహి పంచ బి ర్యుక్తః న రో భవతి పండితః అనగా ఒక వ్యక్తి సమాజంలో గౌరవించబడాలంటే వస్త్రధారణ ఇతరులకు ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు, పాజిటివ్ ఆలోచనలతో కూడిన ఆలోచన, అర్థవంతంగా నేర్చుకున్న విద్య, వినయ విధేయతలతో కూడిన సత్ప్రవర్తన కలిగి ఉండి, మంచి ఆహారం తీసుకొనుట ద్వారా చక్కటి ఆరోగ్యం ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని కలెక్టర్ శ్లోక రూపంలో వివరించారు. అన్ని పాఠశాలల్లో పిల్లల ఆరోగ్యం పై స్క్రీనింగ్ టెస్ట్ కూడా నిర్వహించి అవసరమైన మందుల సరఫరా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి కలెక్టర్ సహపంక్తి శుభదిన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మల్లికార్జున, గ్రామ సర్పంచ్ రాజు, మండల కన్వీనర్ పాఠశాల పూర్వ విద్యార్థి ఎల్లా నాగయ్య, ఎంపీటీసీ వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని

# సద్వినియోగం చేసుకోండి..!

### -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.






ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 07: ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలంలోని, మసీదుపురం, సీతారామపురం, గోపవరం, గాజులపల్లి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు. ఈ పథకం 2023-24 సంవత్సరం నుండి 2026-2027 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, పీఎం సూర్య ఘర్ యోజన స్కీం అఫీషియల్ వెబ్సైట్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారుని పేరు మీద ఉండాలని, విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ఇంటిపై ఏర్పాటు చేసుకునే, సోలార్ సిస్టం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ లో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చని, మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి 2.20 లక్షలు ఖర్చు అవుతుందని 78 వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక కిలో వాట్ నుండి 10 కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం మాత్రం మూడు కిలోవాట్లకు మించి చేసుకున్న సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న గరిష్టంగా 78,000 మాత్రమే సబ్సిడీ వినియోగదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇంటి పైకప్పులపై సౌర పలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలన్నారు. సొంత గృహం కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ల, లైన్మెన్ సుబ్రహ్మణ్యం,విద్యుత్ సిబ్బంది శంకర్, పార్థు, శేఖర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ సంతోషకరం




అమరావతిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7: రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హర్షం వ్యక్తం చేశారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా ? మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా? మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారు అని కూటమి ప్రభుత్వ నాయకులను వైఎస్ షర్మిల నిలదీశారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని అన్నారని.. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. గుజరాత్ లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారని అన్నారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారన్నారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారని వ్యాఖ్యానించారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారని గుర్తుచేశారు. అధికారంలో వచ్చాక నిజాలు నిగ్గు తేలుస్తాం అని.. గొప్ప గొప్ప మాటలు చెప్పారని.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబు అని నిలదీశారు.

# టీచర్లే నిజమైన హీరోలు...



(మొదటి పేజీ తరువాయి)

సింహం గడ్డం గీసుకుంటుంది నేను గీసుకోను అని డైలాగులు చెబితే వెనుక రీరికార్డింగులు వస్తాయని, హీరో నడిచినా దానికి రీరికార్డింగ్ ఉంటుందని... కానీ కార్గిల్ లో చనిపోయినవారికి, టీచర్లకు రీరికార్డింగులు ఉండవని అన్నారు. కానీ సైనికులు, టీచర్లే నిజమైన హీరోలు అని, వాళ్లను గౌరవించాలని పిలుపునిచ్చారు. మనం హీరోలను చూసుకోవాల్సింది సినిమాల్లో నటించే వారిలో కాదు.... మీ టీచర్లలో హీరోలను చూసుకోండి అని విద్యార్థులకు సూచించారు. టీచర్లకు ఎక్కువ వేతనం వచ్చే రోజు రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని... ఇది ఎంతవరకు సాధ్యమో తెలియదుకానీ, ఆ దిశగా తాను ప్రయత్నం చేస్తానని మాటిచ్చారు. టీచర్లకు కూడా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అవసరం అని, తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం ద్వారా వారు అలసిపోతుంటారని పవన్ కల్యాణ్ వివరించారు. ఇక, పిల్లలు సోషల్ మీడియా తక్కువగా వాడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్ ను చదువు కోసం, అభివృద్ధి చెందడం కోసం వాడుతున్నారా, లేక చెడు మార్గాల వైపు వెళ్లేందుకు వాడుతున్నారా అనేది గమనిస్తుండాలని సూచించారు.

విద్యార్థులు, పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, నిధులు తక్కువే అయినా సమస్యల పరిష్కారానికి దారులు వెదుకుతామని చెప్పారు. ఎవరైనా పాఠశాలల స్థలాలను ఆక్రమిస్తే గూండా యాక్ట్ కింద కేసులు పెట్టడం జరుగుతుందని పవన్ హెచ్చరించారు.

### పాఠశాలల నుంచే

# డ్రగ్స్ వ్యతిరేక పోరాటం



(మొదటి పేజీ తరువాయి)

మాయమాటలతో స్నేహం పేరుతో జీవితాలు నాశనం చేసే స్థాయికు వారు వచ్చారన్నారు. టెక్నాలజీతో మంచితో పాటు చెడు ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. 24 గంటలపాటు ఫోన్ చూడటం వ్యసనం.. అదొక బలహీనత అని చెప్పారు. టీచర్లు, తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని అన్నారు. ఒకసారి డ్రగ్స్ వ్యసనంలో పడితే తిరిగి మామూలు మనిషి కావడం కష్టమన్నారు. ఆ వ్యసనం సర్వనాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి కూరగాయల్లా ఇంటి దగ్గరే పండించే స్థాయికి వచ్చారని సీఎం చంద్రబాబు చెప్పారు. బాపట్ల సభలో చంద్రబాబు కొద్దిసేపు మౌనం పాటించారు. దీని వెనుక గొప్ప సంస్కారం ఉంది. బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ విద్యార్థి ప్రసంగించాడు.. ఆ విద్యార్థితో సీఎం మాట్లాడటం ప్రారంభించారు. ఇంతలో మసీదులో నుంచి నమాజ్ ప్రారంభమైంది. వెంటనే సీఎం చంద్రబాబు మౌనం పాటించారు.. అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించారు. నమాజ్ ముగిసిన వెంటనే.. మళ్లీ సీఎం చంద్రబాబు ప్రసంగం ప్రారంభమైంది.

# వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలి

### రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



అమరావతిఆంధ్ర ప్రగతి డిసెంబర్ 7:వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శలు గుప్పించారు. విజయసాయి చీప్ ట్వీట్స్ పెట్టడం సరికాదని ఆమె విమర్శించారు. సీపోర్టు అక్రమాలు, రేషన్ మాఫియాను తప్పుదారి పట్టించడం కోసమే ఆయన ట్వీట్స్ చేస్తున్నారని అన్నారు. ఇలాగే ఉంటే వచ్చేసరి వైసీపీకి 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ.. శనివారం ఉదయం విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విజయసాయి సలహాతోనే వైసీపీ ఓటమి పాలైందని ఆరోపించారు. వైసీపీ బాధ్యతలు విజయమ్మకు అప్పగించాలని సూచించారు. ఇటీవల వాసిరెడ్డి పద్మ వైసీపీని వీడారు. ఆ సమయంలో వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కష్టపడిన వారికోసం జగన్ ఇప్పుడు గుడ్‌బుక్, ప్రమోషన్లు అని అంటున్నారని వాసిరెడ్డి పద్మ చెప్పారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది గుడ్‌బుక్ కాదు.. గుండె బుక్ అని స్పష్టం చేశారు. వారికి ప్రమోషన్లు అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదు అని అన్నారు. ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్.. గుడ్‌బుక్ పేరుతో మరోసారి మోసంచేయడానికి సిద్ధపడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు పార్టీని నడిపించడంలో బాధ్యత లేదని.. పరిపాలన చేయడంలో బాధ్యత లేదని.. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని వాసిరెడ్డి పద్మ విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరని గత ఎన్నికల తీర్పు స్పష్టంచేసిందని అన్నారు. వ్యక్తిగతంగా విధానాల పరంగా అనేక సందర్భాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్ధత కలిగిన నాయకురాలిగా పార్టీలో పనిచేశానని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ప్రజా తీర్పు తర్వాత అనేక విషయాలు సమీక్షించుకుని అంతర్మథనం చెంది వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024

# దివ్యాంగులే విజయ సాధనకు.. దివ్యాంగులకు అండగా ఉంటాం

## - కాత్యాయని గ్రూప్ ఆఫ్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండి. మారుతి కుమార్.

ఆంధ్రప్రదేశ్ నంద్యాల టౌన్ డిసెంబర్ 07: దివ్యాంగులను సమాజంలో మిగిలిన వారితో సమానంగా చూడాలని, దివ్యాంగులకు అన్ని విధాలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ శ్రీ రామకృష్ణారరెడ్డి, సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండి మారుతి కుమార్ అన్నారు. డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో వివేకానంద ఆడిటోరియం నందు 65వ అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా హాజరైనారు. సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండి శ్రీ మారుతి కుమార్ మాట్లాడుతూ...దివ్యాంగులు సాధించలేని విజయాలు అంటూ ఏమీ లేవని ముఖ్యంగా వారికి తగిన ప్రోత్సాహం చేయూత అందిస్తే ఎన్నో రంగాలలో అద్భుతమైన విజయ అవకాశాలు సాధిస్తారని ఉద్ఘాటించారు. దివ్యాంగులు వికలత్వం ఉందని బాధపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళి అన్ని అవకాశాలలో రాణించాలన్నారు. నిరుపేద దివ్యాంగుల కుటుంబాలకు కుట్టు మిషను చంక



కర్రలు మారుతి కుమార్ కాత్యాయని హాస్పిటల్ సెవెన్ హిల్స్ సౌజన్యంతో అందించారు. రాబోయే రోజులలో వికలాంగులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమము లో దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ శ్రీ డాక్టర్ బాబాన్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి, ఆత్మీయ ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీమతి స్వాతి, శ్రీ వివేకానంద ఫౌండేషన్ సభ్యురాలు శ్రీమతి వహీదా, భారతి స్కూల్ హెచ్ఎం మాజీ కౌన్సిలర్ శ్రీమతి రాహేళమ్మ, ఉమెన్ రైట్స్ రాయలసీమ జోన్ చైర్మన్



శ్రీ ఫయాజ్ , ప్రతిభ సొసైటీ నిర్వాహకులు శ్రీ నారాయణ గారు, కేక్ కట్ చేసి తమ అమూల్యమైన సలహాలు సూచనలను తెలియపరిచినారు , వీధి సహాయ సహకారాలతో 200 మంది నిరుపేద వికలాంగులకు బెడ్ సీట్లు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుడిపి మస్తాన్ వలి, ఉపాధ్యక్షులు ఎస్ ఎల్లయ్య, కిరణ్ కుమార్, స్వప్నిల్,కమిటీ సభ్యులు నబి రసూల్, జహీరుద్దీన్, వినోద్, కుమార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం విద్యా హబ్ గా అభివృద్ధి చెందుతుంది.!

## -విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి ఉన్నత స్థాయికి ఎదగాలి.

## -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07: రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని విద్యా హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ గారు పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో మూలానపేటలో ఉన్న మున్సిపల్ ఉర్దూ గర్ల్స్ హై స్కూల్ పేరెంట్స్ , టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, బట్టలు, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కులు తదితర విషయాలపై దృష్టి సారించి తన పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా



చూడాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో భారత దేశంలోనే మన రాష్ట్రం విద్యాభివృద్ధిలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగే విధంగా రాష్ట్రాన్ని విద్య హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.
ఈ కార్యక్రమంలో డి ఎండబ్ల్యూఓ డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉమ్మడి కర్నూలు జిల్లా సబిహ పర్వీన్,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజూ కొత్త ఆశతో మొదలు పెట్టండి, మత్తుకు దూరంగా ఉండండి.

**" -డ్రగ్స్ వద్దు బ్రో,**
**ఇది నీ జీవిత నినాదం కావాలి."**
**-విద్యార్థులుగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి, మీ భవిష్యత్తు ప్రకాశవంతంగా మార్చుకోండి.**
**-నంద్యాల టౌన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 07: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించే "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మెగా టీచర్స్-పేరెంట్ సమావేశహాలు నిర్వహిస్తున్న తరుణంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్



సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి గారు నంద్యాల పట్టణంలోని నూనెపల్లే మున్సిపల్ హై స్కూల్ పాల్గొని విధ్యార్దిని,విధ్యార్థులకు గంజాయి,డ్రగ్స్ మాదక ద్రవ్యాల మొదలగు వాటి వలన కలిగే అనర్థాలను గురించి ఆనారోగ్య సమస్యలను గురించి వివరంగా వివరించినారు.
ఈ సంధర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ డ్రగ్స్ వంటి విషపదార్థాలు మన భవిష్యత్తును నాశనం చేస్తాయి. అందుకే, సమాజంలో ప్రతి ఒక్కరు ఈ సమస్యను ఎదుర్కోవడానికి బాధ్యత వహించాలి. ముఖ్యంగా విద్యార్థులపై డ్రగ్స్ కలిగించే ప్రభావం, దీని వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి వచ్చే నష్టాలు గురించి ప్రత్యేకంగా వివరించారు. యువత దేశ భవిష్యత్. డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలు వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి, వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే కుటుంబం, పాఠశాల, సమాజం మూడు స్థాయిల్లో కూడా అవగాహన ఉండాలని, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే డ్రగ్స్ విస్తరణను అడ్డుకోవచ్చు. మన పిల్లలు మన బాధ్యత అని తెలియజేశారు.

# మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం.

**-మాదకద్రవ్యాలు తీవ్రమైన ఆనారోగ్య సమస్యలు రావడంతో పాటు మరణానికి కూడా దారితీయవచ్చు.**
**-మనమందరం కలిసి రేపటి మాదక ద్రవ్య రహిత నవ సమాజం కోసం కృషి చేద్దాం..పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దాం.**
**-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా .**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 07: నేడు జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ నందు జరిగిన సమావేశం నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను గురించి ఆరోగ్య సమస్యలను గురించి



వివరంగా వివరించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అనే ఒక మంచి ప్రోగ్రాం నిర్వహించడం చాలా సంతోషించవలసిన విషయం. ఈవిదంగా ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు సమన్వయం ఏర్పడుతుందని మరియు తల్లిదండ్రులు వారి పిల్లలు చదువు ప్రవర్తనను తెలుసుకునేందుకు ఒక మంచి అవకాశం కల్గుతుంది. ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు వాడకం జరుగుతుందని వీటి వినియోగం వలన అనేక అనర్థాలు దుష్ప్రభావాలు సమస్యలు తలెత్తుతాయని ముఖ్యమంగా గుండెకళ్ళు ఇతర ముఖ్య అవయవాలకు హాని కల్గుతుంది.
మాదక ద్రవ్యల వలన మానసిక సమస్యలు ఏర్పడి డిప్రషన్ మరియు నేర పవృత్తి వైపు వెళ్లి నేరాలకు పాల్పడడం జరుగుతుందని, తద్వారా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. ఇలాంటి గంజాయి మాదకద్రవ్యాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది.
మీ పిల్లలు ఎవరితో మాట్లాడుతున్నారో? ఏం చేస్తున్నారు?ఎక్కడికి వెళ్తున్నారు ?అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని మరియు చెడు వ్యసనాలకు ,చెడు స్నేహానికి దూరంగా ఉండి మంచి వ్యక్తులతో స్నేహం చేసి ఉన్నత విద్యాను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 07:
గీత జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలకు ఈ సంవత్సరం 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగం నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత కంఠస్థం చేసిన వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక



విభాగంగా, 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాలు లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాలు పైబడిన వారికి మరొక విభాగంగా మొత్తం నాలుగు విభాగాలుగా ఈపోటీలు నిర్వహించబడును. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందించబడును. ఈ పోటీలు 8 వ తేదీ ఆదివారం ఉదయం 9-00 గంటల నుండి కర్నూలు జిల్లా వారికి కర్నూలు నగరం, సి.క్యాంపులోని టి.జి.వి.కళాక్షేత్రం నందు, 9వ తేదీన సోమవారం ఉదయం 9-00 నుంచి నంద్యాల జిల్లాకుగాను నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానములు నుండి ప్రశంసా పత్రం అందించబడునని తెలిపారు. పూర్తి వివరములకు 9059802265 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

# శానిటేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

## -కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07: నంద్యాల ప్రభుత్వాసుపత్రి మరియు వైద్య కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏపీ



శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఆనందరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ జ్యోతి ల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలోని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనందరావు సార్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారికి కనీస వేతనం 26 వేల వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ ఏ నెల మెసేజ్లు ఆ నెలలోనే ఇవ్వాలని కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని టెండర్లు మారుతున్న సమయంలో ప్రతినెల కచ్చితంగా వేతనం ఇచ్చేలాగా ఎంవోయూలో పొందుపరచాలని వారు అన్నారు అలాగే పనికి తగ్గట్టు కార్మికులను పెంచాలని వారు అన్నారు.

# డోన్ కు కేంద్రీయ విద్యాలయం మంజూరు


## -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 07: కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం చెప్పారు. కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ కేంద్రీయ విద్యాలయంలో సీ బీ ఎస్ ఈ సిలబస్ ను బోధిస్తారని శబరి వివరించారు. ఈ విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 50 శాతం సీట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బిడ్డలకు 25 శాతం, ఎస్ సీ, ఎస్ టీ, బీసీ, మైనారటి, ఆర్థికంగా వెనుకబడ్డ వారి పిల్లలు



చదువుకునేందుకు 25 శాతం సీట్లు కేటాయిస్తారని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 27 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా, ఆంధ్రప్రదేశ్ కు 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా అందులో నంద్యాల జిల్లా డోన్ పట్టణంకు కేంద్రం కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం సంతోషంగా ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కేంద్రీయ విద్యాలయం వల్ల ప్రతి ఏటా నంద్యాల జిల్లా విద్యార్థులు 960 మంది సెంట్రల్ సిలబస్ తో చదువుకునే అవకాశం ఉందని, 63 మందికి ఉద్యోగాలు వస్తాయని ఇంత మంచి అవకాశం డోన్ పట్టణానికి కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు నంద్యాల జిల్లా ప్రజలతరుపున ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# దూదేకుల మహాసభ బ్యానర్లను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 07: దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో ఈనెల 20, 21న ఉమ్మడి విశాఖలో జరుగుతున్న దూదేకుల సింహ గర్జన బ్యానర్లను న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఫారూఖ్ గారు ఆవిష్కరించడం జరిగిందని, అలాగే ఆయనను సభకు ముఖ్య అతిధిగా ఆహ్వానించగాఈ సభకు కచ్చితంగా హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారని దూదేకుల సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పర్లా దస్తగిరి జిల్లా కోశాధికారి హుస్సేన్ అప్ప గోస్పాడు నాయకులు హుస్సేన్ ను పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్ పట్టణ కోశాధికారి సోమశేఖర్ యూత్ అధ్యక్షుడు పరుపుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలోని 20 లక్షల దూదేకుల వారు దూదేకుల కార్పొరేషన్ గురించి ఎదురుచూస్తున్నారని, దానికి సంబంధించిన బిల్లును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించాలని, అలాగే కార్పొరేషన్ కమిటీని ప్రకటించాలని మంత్రి కి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు.. పాఠశాలల నుండే ప్రారంభం

## -నంద్యాలలో తను చదువుకున్న స్కూల్ లోనే మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మంత్రి.

## -పూర్వ విద్యార్థులతో కలిసి .. పెద్ద మున్సిపల్ హైస్కూల్ లో సందడి చేసిన మంత్రి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం అవుతాయని.. అలాంటి చదువు ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

నంద్యాల పట్టణం గుర్రాల పేట నందు ఉన్న కాదర్ బాద్ నరసింగరావు స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం ఉదయం పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఫరూక్ కు హర్షధ్వానాల మధ్య విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కు కరచాలణం ఇచ్చేందుకు విద్యార్థినిలు పోటీపడ్డారు. తల్లితండ్రులకు నమస్కరిస్తూ, విద్యార్థులకు అభివాదాలు చేసిన మంత్రి ఫరూక్ .. పాఠశాల పూర్వ విద్యార్థులైన డాక్టర్ సహదేవుడు , వెంకటేశ్వర్లు , మిద్దె ఉసేని , సభకు పరిచయం చేసి సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రుల చేత.. ప్రతిజ్ఞ చేయించిన అధ్యాపకులు, పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. సమావేశంలో విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అలాగే మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మీటింగ్ కి




ముందు పాఠశాలను సందర్శించి తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు నేను చదువుకున్న పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని నా చిన్ననాటి జ్ఞాపకాలు నాకు గుర్తుకొస్తున్నాయని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మనందరం కూడా మారాలని, ఆడపిల్లలను తక్కువ చేసి చూసే రోజులు ఎప్పుడో పోయాయన్నారు. ఆడపిల్లలు జీవితంలో ఎలాంటి పరిస్థితులైనానైనా ఎదుర్కొని, చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి చెరుకునేలా అధ్యాపకులు, తల్లిదండ్రులు తీర్చిదిద్దుతూ.. వారిని ప్రోత్సహించాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

**-డ్రగ్స్ వద్దు బ్రో : ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**

అలాగే జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత



రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా మేము ముందుకు వెళ్తున్నామని అందుకు అందరూ సహకరించాలని కోరారు అదే విధంగా, మత్తు వలన ఏది చెడు ఏది మంచి తెలుసుకునే సిచువేషన్ లో ఉండలేరని మత్తు వ్యసనం వల్ల ఎవరైనా మంచి చెప్పిన వారి మీదనే తిరగబడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని .. మత్తు వలన ఆరోగ్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింటుందన్నారు . ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినిలను ఇబ్బంది పెడితే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని తెలియజేశారు. అందరికీ డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తూ ఉన్నామని అందరిలో మార్పు రావాలని అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. డ్రగ్స్ , మత్తు పదార్థాల గురించి ఎవరికైనా ఏమన్నా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి వెంటనే తెలియజేయాలన్నారు .. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , ఎంఈఓ , హెచ్ఎం , ఉర్దూ








డిఐ , వన్ టౌన్ , ట్రాఫిక్ సిఐలు , వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు పాఠశాల అధ్యాపకులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ :
నంద్యాల పటంలోని శ్రీనివాస్ సెంటర్ నందు రమణ నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ షాపింగ్ మాల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో నూతనంగా షాపింగ్ మాల్ రావడం చాలా సంతోషంగా ఉందని సిఎంఆర్ షాపింగ్ మాల్ 39వ బ్రాంచ్ ను నంద్యాలలో ఏర్పాటు చేయడం చాలా శుభసూచికమని ఈ అవకాశాన్ని నంద్యాల



పట్టణ ప్రజలు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తక్కువ ధరలకు నాణ్యమైన వస్తువులు, బట్టలు ఇక్కడ లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్



తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల డిఎస్పి , డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నంద్యాల వాస్తవ్యులు గోళ్ల రాజేష్ జన్మదిన వేడుకలు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 07:** నంద్యాల వాస్తవ్యులు బిజినెస్ మాన్ గోళ్ల రాజేష్ జన్మదినం సందర్భంగా ఎస్సార్ బీసీ కాలనీ నందు ఉన్న పరివర్తన హెల్త్ సెంటర్ నందు చిన్న పిల్లల చేత కేక్ కట్ చేయించి వారికి తినిపించడం జరిగింది మరియు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా ఆడంబరాలు ఫంక్షన్లు నిర్వహించి ధనము వృధా సమయము వెచ్చించి చేసే కార్యక్రమాల కంటే కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ఆ చేసిన కార్యక్రమము డబ్బు కు ప్రయోజనకరమవుతుంది కొంతమంది కడుపు నింపుతుంది మరో కొంతమందికి స్ఫూర్తిని ఇస్తుంది అంటూ కూడా ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు గొల్ల రాజేష్ ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నామని భవిష్యత్తులో వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్నో చేయాలని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏడో వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి మస్తాన్ బాబా,డెమోక్రసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది షేక్.రియాజ్,మరియు కొంతమంది మీడియా సోదరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

## -టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో డిసెంబర్ 10 వ తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ మస్తాన్ వలి , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ తో కలిసి టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 2 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 80 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జంపు రోప్ లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:** నంద్యాల జిల్లా జంప్ రోప్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున నంద్యాలలో నిర్వహించిన జిల్లా స్థాయి జంప్ రోప్ పోటీల యందు నంద్యాల లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విద్యార్థుల పాల్గొని, అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపిక కాబడిన విద్యార్థుల వివరాలు:

1. ఆర్. రిషిక్ నగేష్,2. డివి. సత్యానంద రెడ్డి,3.టీ . లక్ష్మీ శశిధర్,
4.ఆర్ . సాయి రోహిత్,5.ఎస్ . వలి,6.ఎస్ . మా భాష,
7.ఎం . సుకుమార్,8.కె . ఎర్ర స్వామి . మొదలైన విద్యార్థులు ఈనెల 14, 15 తేదీలలో శ్రీ సత్య సాయి జిల్లాలోని ఒడిసి అనే గ్రామంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రమ్య రెడ్డి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి రమ్య రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల్లో మానసిక ధైర్యం ధైర్యం కలుగుతుందని, వీటి ద్వారా లభించే ప్రశంసా పత్రాల ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగ భద్రత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# గిరిజనుడి పై దాడి దుర్మార్గం..!

## -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

## -నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.

## -గిరిజనుడికి న్యాయం జరగకపోతే వెలుగోడు స్టేషన్ ముందు ధర్నా గిరిజనులకు పిలుపునిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 07:
వెలుగోడు మండలంలో గిరిజనుడి పై నలుగురు వ్యక్తులు దాడి చేయడం దుర్మార్గమని, వాళ్లపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపడ్డారు.

శనివారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లి నాయక్ ను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తో కలిసి పరామర్శించారు. సంఘటన ఎలా జరిగిందని ఆరా తీశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ వెలుగోడు మండలం జమ్మి నగర్ తండాలో నివాసముంటున్న మల్లీ నాయక్ పై నలుగురు వ్యక్తులు విచక్షణ రహితంగా కర్రలతో రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ఈ ఘటన జరిగి రెండు రోజులు కావస్తున్న వెలుగోడు పోలీసులు వారిపైన ఎందుకు కేసు నమోదు చేయలేదన్నారు. స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇలాంటి ఘటనలు తండావాసులపై ఎన్నో దాడులు జరిగిన గత పోలీసులు నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపైన కఠినంగా చర్యలు తీసుకునింటే ఇలాంటి దాడులు జరుగుతాయా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడ్డ వారి పైన ఎస్సీ ఎస్టీ, అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రేపు ఆదివారం వెలుగోడు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని తెలిపారు. బాధితుడికి న్యాయం జరగకపోతే స్టేషన్ ముందు నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు రావాలని గిరిజలకు పిలుపునిచ్చారు.